# ఇక పోలీసు తడాఖా!

- సామాన్య ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురి చేసే వ్యక్తులపై కఠిన చర్యలు
- రోడ్డు ప్రమాదాల నియంత్రణ కొరకు నిత్యం వాహన తనిఖీ
- వాహనదారులకు అవగాహన సమీక్షలో ఎస్పీ రోహిత్ రాజు





**కొత్తగూడెం మార్చి 12 నవభూమి ప్రతినిధి:** జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ నివారణా చర్యలను చేపట్టాలని . జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పోలీసు అధికారులతో బుధవారం ఏర్పాటు చేసిన నేర సమీక్షా సమావేశం లో సూచించారు. గత నెలలో వర్టికల్స్ వారీగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లలో నమోదైన పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని తెలిపారు.పోక్సో కేసులలోని నిందితులకు త్వరతగతిన శిక్ష పడే విధంగా కృషిచేయాలని సూచించారు.గంజాయి అక్రమ రవాణా, మట్కా, క్రికెట్ బెట్టింగులు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. అన్ని స్టేషన్ల పరిధిలో ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా కృషి చేసి నేరాల నియంత్రణకు పాటుపడాలన్నారు. రాబోయే నెలలో జరగనున్న భద్రాచలం శ్రీరామనవమి ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని సూచించారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో నిత్యం రోడ్లపై సంచరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఉండాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా నిత్యం వాహన తనిఖీలు చేపడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. షీ టీమ్స్, భరోసా కేంద్రాల ఆవశ్యకత గురించి అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేసి భాధిత మహిళలకు అండగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఇల్లందు డిఎస్పీ చంద్రభాను, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామీ, డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, ఐటీ సెల్ సీఐ నాగరాజు రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


# ఎస్పీని ఆహ్వానించిన ఆరోగ్య మిత్రులు

- ఈనెల 23న ప్రకృతి- ఆరోగ్య మహాసభ

**కొత్తగూడెం మార్చి 12 నవభూమి ప్రతినిధి:** ఈనెల 23వ తేదీన కొత్తగూడెంలో జరిగే ప్రకృతి ఆరోగ్య-మహాసభలకు హాజరుకావాలని ఆరోగ్య మిత్రులు ఎస్పీని కోరారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ బి రోహిత్ రాజు ని కొత్తగూడెం ప్రకృతి ఆశ్రమం సభ్యులు కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. 23వ తేదీ ఆదివారం ప్రకృతి ఆశ్రమం ఆధ్వర్యంలో ప్రకృతి ఆరోగ్య మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభలలో శారీరక ఆరోగ్యం- మానసిక ఆరోగ్యం -సామాజిక ఆరోగ్యం లతో పాటు ప్రకృతి పర్యావరణ పరిరక్షణపై ప్రముఖ ప్రకృతి కవి డాక్టర్ జి. జయరాజు, ప్రముఖ సైకాలజిస్ట్, మోటివేషనల్ స్పీకర్, డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు, జాతీయ బాలోత్సవ్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రమేష్ బాబు, జాతీయ జలసాధన సమితి అధ్యక్షుడు, నల్లగొండలో సహజ అడవి సృష్టికర్త, దుశర్ల సత్యనారాయణలు పాల్గొని ప్రసంగిస్తారని నిర్వాహకులు తెలిపారు. మీరు కూడా ఈ సభలలో పాల్గొని సందేశం అందించాల్సిందిగా నిర్వాహకులు ఎస్పీని కోరారు. దీనికి ఎస్పీ స్పందిస్తూ.. అన్ని రకాల ఆరోగ్యానికి సంబంధించిన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందియమన్నారు.



అవకాశం ఉన్న వారందరూ ఈ సభలకు హాజరై వివిధ రకాల ఆరోగ్యాలపై అవగాహనను పెంచుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఎస్పీని కలిసిన సభ వారిలో కొత్తగూడెం మున్సిపల్ గ్రీన్ అంబాసిడర్ మొక్కల వెంకటయ్య, కో-ఆర్డినేటర్ జి. సుగుణారావు, బంగారి శంకర్ లు ఉన్నారు.

నవభూమి

జిల్లా అనుబంధం

13 మార్చి ,2025 గురువారం | పేజీలు:6

www.epaper.navabhoomi.in


# ప్రణాళిక ప్రకారం క్రమపద్ధతిలో ఖమ్మం అభివృద్ధికి చర్యలు

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు
- ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్‌లో మురుగు నీటి పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

5

**ఖమ్మం నవభూమి బ్యూరో, మార్చి12:** ప్రణాళిక ప్రకారం క్రమ పద్ధతిలో ఖమ్మం నగర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. బుధవారం మంత్రి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ నందు అమృత్ 2.0 పథకంలో భాగంగా 249 కోట్ల 52 లక్షలతో మురుగు నీటి పైప్ లైన్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఖమ్మం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ప్రాజెక్టు సంబంధించిన వివరాలను పబ్లిక్ హెల్త్, మునిసిపల్ ఇంజినీరింగ్ ఖమ్మం డివిజన్ కార్యనిర్వాహక ఇంజనీర్ వి. రంజిత్ వివరించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వరద వచ్చినప్పుడు చూసుకుందాం అని ఆక్రమణలు చేసి నిర్మాణాలు చేసిన ఫలితంగా మున్నేరు వరదలు వచ్చాయని తెలిపారు. గత 100 సంవత్సరాల చరిత్ర చూసినా మున్నేరు నది అంత భారీ వరదలు రాలేదని అన్నారు. వరదల సమయంలో ప్రాణ నష్టం కల్గకుండా ప్రజలను కాపాడారని, వరదల తర్వాత ప్రతి ఇంటిని శుభ్రం చేసే వరకు సహాయ, సహకారాలు అందించారని తెలిపారు. గతంలో వచ్చిన పరిస్థితి మరోసారి ఖమ్మం నగరానికి రాకూడదని, రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు కష్టాలు ఉన్నా డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు. కలెక్టర్ చెప్పిన విధంగా దేశంలో అత్యధికంగా పట్టణీకరణ జరుగుతుందని అన్నారు. ప్రజల కోరిక మేరకు ప్రశాంతమైన ఖమ్మం నగరం తయారు చేస్తున్నామని, శాంతి భద్రతలు పకడ్బందీగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరంలో ఎక్కడైనా ఆక్రమణలు ఉంటే రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ న్యాయబద్ధమైన పద్ధతులలో తొలగించాలని మంత్రి మునిసిపల్ అధికారులను ఆదేశించారు. ఆక్రమణలలో ఎక్కడైనా పేదలు ఉంటే వారికి అవసరమైన ఇండ్ల స్థలం, ఇండ్లు, జీవనోపాధికి ప్రభుత్వ పథకాల క్రింద కలెక్టర్ ద్వారా సహాయం అందించాలని అన్నారు. ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని, ప్రణాళిక ప్రకారం అభివృద్ధి చేయాలని, వివిధ శాఖలు



సమన్వయం చేసుకుంటూ ఇప్పటి నుండైనా ప్లాన్ ప్రకారం అభివృద్ధి జరగాలని అన్నారు. డ్రైనేజీ పనులను చివరి నుండి ప్రారంభించాలని, 9.5 కిలోమీటర్ల మేర డ్రైనేజీ పనులు చేపట్టామని, ప్రతి కిలో మీటర్ కు రెండు, మూడు యంత్రాలు పెట్టి పనులు కొనసాగించాలని మంత్రి ఆదేశించారు. రాజీవ్ లింకు కెనాల్ ను 18 యంత్రాలతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశామని, అదే స్ఫూర్తితో ఇక్కడ పని చేయాలని, 3 నెలల వ్యవధిలో వర్షాకాలం వచ్చే లోపు 9.5 కిలో మీటర్ల డ్రైనేజీ పనులు పూర్తి కావాలని అన్నారు. ఆక్రమణలను తప్పనిసరిగా తొలగిస్తామని, అవసరమైతే పోలీసుల సహకారం తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలో ఉన్న అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు ప్రజలను సిద్ధం చేయాలని అన్నారు. రోడ్ల పైకి వేస్తున్న ర్యాంపులను కూడా పూర్తి స్థాయిలో తొలగించాలని అన్నారు. రైల్వే స్టేషన్, పొట్టి శ్రీరాములు రోడ్డు వెడల్పు చేయాలని ప్రజలు కోరుతున్నారని, ఆర్డిఓ కార్యాలయ రోడ్డు డివైడర్ తొలగిస్తేనే సంతోషించారని అన్నారు. ప్రజల అవసరాల కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి సూచించారు. అధికారులను ఎక్కడ ప్రజా ప్రతినిధులు ఇబ్బందులు గురి చేయవద్దని , పనులలో ఆటంకం కలిగించవద్దని అన్నారు. ప్రభుత్వ భూములలో జెండాలు పాతడం ఆపేయాలని, పేదలకు కలెక్టర్ ద్వారా అర్హత మేరకు భూ పంపిణీ చేస్తామని అన్నారు. రోడ్డుపై ఏ రకమైన మత ప్రార్థనా మందిరాలు ఉండవద్దని అన్నారు. క్రమపద్దతిలో అభివృద్ధి చేస్తేనే ప్రజలకు ఉపయోగం ఉంటుందని అన్నారు. ఖమ్మం నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ , ఇతర అభివృద్ధి పనులు చేపట్టాలని ముఖ్యమంత్రికి ప్రతిపాదనలను సమర్పించామని అన్నారు.

## బొమ్మల వంశీయుల ఆరాధ్య దైవం

### సమ్మక్క- సారలమ్మ క్రీడలు ప్రారంభం



**ఆళ్లపల్లి మార్చి 12 నవభూమి:** ఆళ్ళపల్లి మండల స్థాయి క్రీడలు ప్రారంభమునకు జోగ.రాంబాబు టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ముఖ్య అతిధిగా హాజరై క్రీడలు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఆదివాసీలు వివిధ పండుగలను జరుపు కుంటారు. గిరిజనుల పండుగలు ఐక్యతకు ప్రతిరూపం ఎంతో సందడిగా ఉంటాయన్నారు. అపురూపం ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలు కట్టుబాట్లతో జీవనం ఆహార్యం గొప్ప ఐక్యత అడవి తల్లి ఒడిలో నిత్యం ఇలా ప్రత్యేక జీవన శైలి ఆదివాసీలకి సొంతం వాళ్లే దేశానికి మూలవాసులు నీతి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్న గిరి మాణిక్యాలు తమ సంస్కృతిని కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఈసం రవీందర్ టీచర్, టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు భోజ్య, పాయం పాపారావు, పాయం సత్యనారాయణ, సోలం జనార్దన్, గ్రామ పెద్దలు జోగ సారయ్య, చిన గౌరయ్య, గోగ్గల రమేష్, కొమరం, బొర్రయ్య, ఈసం సమ్మయ్య, కనక రాజు, వసంత రావు, రామ చంద్రయ్య, బాబు, రామయ్య, రమేష్, సత్యం, ఏడుల్లా, రమేష్, బూడిద కొమరం నాగేశ్వరరావు, గ్రామ యూత్ కమిటి, క్రీడాకారులు పాల్గొన్నారు.

## బుద్ధారం తండాలో సిమెంట్ రోడ్డు శంకుస్థాపన



**గార్ల, నవభూమి, మార్చి 12:** గార్ల మండలం బుద్దారం తండా లో ఐదు లక్షల రూపాయల ఈజీఎస్ నిధులతో నిర్మించ తలపెట్టిన సిమెంటు రోడ్డు కు గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత రహదారుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్, కాంగ్రెస్, సిపిఎం పార్టీల నాయకులు కట్టా శ్రీనివాస్, నాగరాజు, కిషన్, మోతీలాల్, లోకేశ్వర రావు, నంద్యా, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం, వంట సామాగ్రి వితరణ



**ములకలపల్లి మార్చి 12 నవభూమి:** మండల పరిధిలో రింగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కోండ్రు వెంకటరమణ గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం ఆమె దశదినకర్మలకు గాను పత్రిక విలేకరి, ఆదివాసీ సంఘం నాయకుడు గడ్డం ఉదయ్ హాజరై కుటుంబ సభ్యులను ఓదార్చి, కుటుంబ సభ్యులకు మూడు వేల రూపాయిలు విలువచేసే 25 కేజీల బియ్యం, వంట సామాగ్రిని బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కోండ్రు సుందర్రావు, కారం రాంబాబు, కీసరి వెంకటేశ్వర్లు, సోడే బుజ్జి, మడకం రమేష్ సోడే సాయి పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు పది వేలు వేతనం చెల్లించాలి

■ ఏఐటీయూసీ నేత నిమ్మటూరి రామకృష్ణ



**సత్తుపల్లి, నవభూమి, మార్చి 12 :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా మధ్యాహ్నం భోజనం కార్మికులకు నెలవారి వేతనం పదివేల రూపాయలు ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి అమలు చేయాలని ఏఐటీయూసీ నేత, మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు నాయకుడు నిమ్మటూరి రామకృష్ణ కోరారు. బుధవారం వేంసూర్ రోడ్డు లోని తాపీ వర్కర్స్ యూనియన్ భవనం లో మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మధ్యాహ్న భోజన పథకంవర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు కుంట వెంకమ్మ అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న నిమ్మటూరి రామకృష్ణ మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం కార్మికులకు 2023 ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కార్మికులకు ముడువేల వేతనాన్ని పదివేలకు పెంచుతామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో మధ్యాహ్న భోజన కార్మికులకు బడ్జెట్లో నిధులు పెంచడం ద్వారా కార్మికులకు ఇచ్చిన వాగ్దానం అమలు చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత పది నెలకాలంగా కోడి గుడ్ల కొనుగోలు బిల్లులు, 9, 10 తరగతుల మెనూ బిల్లులు చెల్లించలేదన్నారు. 2023 అక్టోబర్ నుంచి 2024 జనవరి వరకు సీఎం పోషకాహారం పథకానికి నిధులు కేటాయించి పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. పెరిగిన నిత్యవసర ధరలను అనుగుణంగా మెనూ చార్జీలను పెంచాలన్నారు. రాగి జావా తయారు చేయుటకు గ్యాస్ బిల్లులు, వంట పాత్రలను ప్రభుత్వమే అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల పార్టీ కార్యదర్శి తడకమళ్ళ యోబు, ఏఐటీయూసీ సత్తుపల్లి మండల కార్యదర్శి తలగారపు రామారావు, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి మహాదేవ లక్ష్మి, జిల్లా కమిటీ సభ్యురాలు శ్రీలక్ష్మి, వెంకటలక్ష్మి, జరీనా, పొదిలి సావిత్ర, సత్యవతి, సీతమ్మ,నాగలక్ష్మి, రాఘవమ్మ, చుక్కయమ్మ, విజయలక్ష్మి, చంటమ్మ, రాజ్యలక్ష్మి, దేవి, విజయ తదితరులు పాల్గొన్నారు.

# నిరవధిక నిరాహార దీక్షలు ప్రారంభం

**కొణిజర్ల, నవభూమి, మార్చి12:** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ పిలుపు మేరకు బుధవారం మండల కేంద్రము కొణిజర్ల నిరవధిక నిరాహార దీక్షలు ప్రారంభమైయ్యాయి. దీక్షలను ఎంఎస్పీ మహాజన సోషలిస్టు పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ ప్రారంభించారు. దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి అంజయ్య మాదిగ మాట్లాడుతూ 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం ఎస్సీలలో ఉండే 58 కులాలకు ఎస్సీ రిజర్వేషన్ ఫలాలు అందించాలని పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ నాయకత్వంలో అనేక విరోచత పోరాటాలు చేసి అనేకమంది మాదిగ బిడ్డలు వీరమరణం పొందిన విషయం సమాజానికి విదితమేనని తెలిపారు. దేశ అత్యున్నత న్యాయస్థానం జస్టిస్ చంద్ర చూడ్ నాయకత్వంలో ఏడుగురు సభ్యుల ధర్మాసనం ఎస్సీ వర్గీకర న్యాయ బద్ధమైనదేనని ఆగస్టు 1న చారిత్రాత్మకమైన తీర్పునిచ్చిందని వెంటనే రాష్ట్రాలు ఎస్సీ వర్గీకరణ చేయాలని తీర్పులో పేర్కొనడం జరిగిందన్నారు. అదే రోజు తెలంగాణ శాసనసభ సమావేశాల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తామని భారతదేశంలో మొట్టమొదటిగా తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేసి ఎస్సీలలో ఉండే అన్ని కులాలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని గతంలో ఇచ్చిన ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ లో ఆర్డినెన్స్ తీసుకువచ్చి ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ ఎస్సీ వర్గీకరణ అమలు చేసి ఎస్సీలలో ఉన్న అన్ని కులాలకు న్యాయం చేస్తామని చెప్పారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలల మనువాదుల ఒత్తిడికి తలొగ్గి అక్టోబర్ నెలలో డీఎస్సీ ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వటం జరిగిందన్నారు. దీనివల్ల మాదిగ కులాల విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ చట్టం చేస్తాని ముఖ్యమంత్రి చెప్పడం ఆస్యాస్పదంగా ఉందన్నారు చట్టమైన తర్వాత జీవో వచ్చేంతవరకు ఏ ఒక్క ఉద్యోగ నియామకాలు కూడా చేపట్టనని కల్లబొల్లి మాటలు చెప్పిన



ముఖ్యమంత్రి గ్రూప్ వన్ గ్రూప్ టూ గ్రూప్ త్రీ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్, ఎక్స్టెన్షనల్ ఆఫీసర్, జూనియర్ లెక్చరర్ నియామక పత్రాలు దాదాపుగా 1600 మందికి అందజేస్తున్నాడు అంటే, ఇది నిజం కాదా మాలల ఒత్తిడికి తలగి ప్రధానమైన పోస్టులన్నీ మాలలకి కట్టబెడుతున్నాడు అంటే మాట తప్పిన ముఖ్యమంత్రి తక్షణమే రాజీనామా చేస్తావా లేదా లేకపోతే భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి పునాదులు లేకుండా చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ ప్రభుత్వం మీద రేవంత్ రెడ్డి మీద అంజయ్య మాదిగ నిప్పులు చెరిగారు. లేకపోతే తక్షణమే ఎస్సీ వర్గీకరణ చట్టం అయ్యేంతవరకు తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చేయకూడదని ప్రధాన డిమాండ్. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరావధిక నిరాహార దీక్షలో జరుగుతున్నాయని గుర్తు చేశారు. దీక్ష శిబిరంలో ఎంఎస్పీ మండల అధ్యక్షులు చాట్ల భాస్కరరావు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి కోర్లకంటి రవికుమార్ మాదిగ, నాయకులు బెల్లంకొండ కృష్ణ మాదిగ, చాట్లా చిన్న ఏసు మాదిగ, చాట్ల జయరాజు మాదిగ, బోరా సుధాకర్ మాదిగ, గొడ్డు గొర్ల శ్రీను మాదిగ, గొడ్డు గొర్ల పెద్ద శ్రీను మాదిగ, బండారుపల్లి నరేష్ మాదిగ, బండారుపల్లి వివేక్ మాదిగ, రెడ పింగి గోపయ్య మాదిగ, కొణిజర్ల మండల వికలాంగుల సంఘం అధ్యక్షులు బానోత్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగం సంక్షోభానికి పాలకులే కారణం

**గార్ల , నవభూమి, మార్చి 12:** కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్ల వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడి పోయిందని ఏఐకెఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి నాగేశ్వరరావు అన్నారు. గార్ల మండలం మద్ది వంచ గ్రామంలోని గిరి ప్రసాద్ భవనంలో బుధవారం జరిగిన రైతు సంఘం మండల మూడవ మహాసభలో ఆయన మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర రాకపోవడంతో అప్పుల ఊభీలో కూరుకుపోయి ఆత్మహత్య లకు పాల్పడుతున్నారని, నష్టాల బారిన పడుతున్న రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకిచ్చిన హామీలను నెరవేర్చాలని,కేంద్ర ప్రభుత్వ నల్ల చట్టాలను రద్దు చేయాలని,పెండింగ్ ఉన్న రుణ మాఫీ బకాయలను విడుదల చేయాలని నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈనెల 18వ బయ్యారం మండల కేంద్రంలో జరిగే జిల్లా మూడవ మహాసభలను విజయవంతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. అనంతరం నూతన మండల రైతు సంఘం కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా రాగం రమేష్, సోమనబైన కృష్ణమూర్తిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తొలుత రైతు సంఘం పతాకాన్ని సీనియర్ నాయకుడు కట్టె బోయిన బిక్షమయ్య




ఆవిష్కరించగా మహాసభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టె బోయిన శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేక వీరన్న, సంఘం నాయకులు జనార్ధన్, వెంకన్న, సత్య నారాయణ, నాగయ్య, వీరన్న, రమేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## గార్లకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి



**గార్ల, నవభూమి, మార్చి 12:** మండల కేంద్రమైన గార్ల, చుట్టుపక్కల గ్రామాలకు మహబూబాబాద్ జిల్లా నుండి బస్సు కూడా సౌకర్యం కల్పించాలని గార్ల మండల అఖిల పక్షం నాయకులు ఆర్టీసీ రీవిజనల్ మేనేజర్ రామారావుకు విజ్ఞప్తి చేశారు. గార్ల లో ఆర్టీసీ కార్గో సేవలు ప్రారంభించేందుకు వచ్చిన ఆర్ ఎం కు అఖిల పక్షం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గార్ల మండలంలో పక్కా రహదారులున్న జిల్లా కేంద్రానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు అనేక వ్యయప్రయాసలకు లోను కావాల్సి వస్తుందన్నారు. దీంతో స్పందించిన ఆర్ ఎం రామారావు మండల కేంద్రమైన గార్లకు బస్సు సదుపాయం కల్పించేందుకు చర్యలు చేపట్టాలని మహబూబాబాద్ డిపో మేనేజర్ కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు రామయ్య, వేలాద్రి, నరేందర్, శివకుమార్, అఖిల పక్షం నాయకులు, ప్రయాణికులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్ష...

### సంఘీభావం తెలిపిన బిజెపి



**ఏర్రుపాలెం,నవభూమి,మార్చి 12:** ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తలపెట్టిన రిలే నిరాహార దీక్ష ఎర్రుపాలెం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కూరపాటి ప్రభాకర్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు.తెలంగాణలో ఉన్నటువంటి రిజర్వేషన్లు అమలు కాకుండా నిరుద్యోగులకు గ్రూప్ వన్, గ్రూప్ టు,గ్రూప్ త్రీ ఉద్యోగాలను నియమించవద్దని ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్ష చేయడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి దళిత మోర్చా జిల్లా కార్యదర్శి దేవరకొండ కోటేశ్వరరావు వారికి మద్దతిస్తూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ తలపెట్టినటువంటి వర్గీకరణ విషయంలో మాదిగులకు మద్దతిస్తూ వర్గీకరణ అమలు కావాల్సిందిగా సుప్రీంకోర్టు కూడా తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు.ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని ఎమ్మార్పీఎస్ నాయకులకు మద్దతు ప్రకటించినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు దేవరకొండ కోటేశ్వరరావు,గరికపాటి పురుషోత్తం,రామశెట్టి రామకృష్ణ,జనసేన నాయకులు మిర్యాల నాగేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ నాయకులు కూరపాటి ప్రభాకర్ మాదిగ,సుధీర్ మాదిగ,కిషోర్ మాదిగ,రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను సందర్శించిన ఎంఈఓ వెంకట్

**పరిగి,మార్చి 12 ( నవభూమి) :-** వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని బాస్పల్లి,రత్న నాయక్ తండా, గొడుగోని పల్లి పాఠశాల లను దోమ మండల ఎంఈఓ వెంకట్ సందర్శించి పలు అంశాలను పరిశీలించారు.ఇందులో భాగంగా మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేసారు.అనంతరం ఎం ఈ ఓ వెంకట్ మాట్లాడుతూ మెనూ ప్రకారం భోజనం అందిస్తూ రుచికరంగా చేయాలని తగు సూచనలు చేయటం జరిగిందిఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో సత్తా చాటిన గిరి పుత్రుడు

- ఘనంగా సన్మానించిన మణుగూరు నేతాజీ వాకర్స్ టీమ్







**మణుగూరు మార్చి 12 నవభూమి ప్రతినిధి:** జాతీయ స్థాయి అథ్లెటిక్ క్రీడాకారుడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం మారాయి గూడెం గ్రామానికి చెందిన అపక సతీష్ కి కర్నాటక రాష్ట్రంలోని బెంగుళూరు లో మార్చి 4 నుండి 9 వరకు మాస్టర్స్ అథ్లెటిక్స్ పెడరేషన్ ఆఫ్ ఇండియా ( ఎం ఏ ఎఫ్ ఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన రన్నింగ్ పోటీలో 100 మీటర్ల రన్నింగ్ విభాగంలో మూడవ స్థాయిలో నిలిచి కాంస్య పతకం గెలిపొందడం జరిగింది. మణుగూరు కి చెందిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ వాకర్స్ టీమ్ సభ్యులు ఫిబ్రవరి 23న అపక సతీష్ ఆర్థిక పరిస్థితి తెలుసుకొని బెంగుళూరు వెళ్ళడానికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించినందుకు గాను కృతజ్ఞతతో మణుగూరు వచ్చి వారిని కలవడం జరిగింది. ఈ సందర్భంగా నేతాజీ వాకర్స్ టీమ్ సభ్యులు శ్రీ భార్గవ ఆటోమొబైల్స్ హీరో షో రూమ్ అధినేత ఎన్. విజయ భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ రావులపల్లి రామమూర్తి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తాళ్లపల్లి యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో అపక సతీష్ కి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపక సతీష్ మన ప్రాంతం నుండి జాతీయ స్థాయి పోటీలో పాల్గొని వేలాది మందిలో మూడవ స్థానంలో కాంస్య పతకం గెలవడం చాలా గర్వంగా ఉందని, ఇటువంటి పేద యువకులను ప్రోత్సహించడం మన అందరి బాధ్యత అని అన్నారు. భవిష్యత్ లో జరిగే ఇంటర్నేషనల్ పోటీలకు సెలక్ట్ కావడం చాలా సంతోషంగా ఉందని, అక్కడ కూడా పాల్గొని మరిన్ని పథకాలు సాధించి మన ప్రాంతానికి,మన జిల్లాకు,మన రాష్టానికి,దేశానికీ మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అపక సతీష్ కి నేతాజీ వాకర్స్ టీమ్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నేతాజీ వాకర్స్ టీమ్ సభ్యులు సామ శ్రీనివాసరెడ్డి, వడ్డాణం రమేష్, జొన్నలగడ్డ వెంకటేశ్వరావు, శంకర్ రెడ్డి, వాగబోయిన నాగేశ్వరరావు, శంకర్, వంగా సంతోష్, కాంపాటి ప్రసాద్, కొరిమిల్ల శ్రీనివాస్, కనుకు రమేష్, ఆర్. సుమన్, రామిరెడ్డి, అలవాల రాంబాబు, అమర కిరణ్, కాంట్రాక్టర్ రామకృష్ణ, బాబురావు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలాగా వీధి వ్యాపారుల ప్రాంగణం తీర్చిదిద్దాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- కొనుగోలుదారుల రద్దీ దృష్టా మరిన్ని వసతులు ఏర్పాటు
- పాతబస్టాండ్ ఎదురుగా ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణాన్ని ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మంనగరం, నవభూమి, మార్చి 12:** మౌళిక వసతుల కల్పనలో రాజీపడకుండా ప్రజలకు అసౌకర్యం కలగకుండా వీధి వ్యాపారుల ప్రాంగణం అనువుగా ఉండే విధంగా ప్రణాళిక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరంలోని పాత బస్టాండ్ ఎదురుగా ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణం ను ఆకస్మికంగా సందర్శించారు. కూరగాయలు అమ్మే షెడ్ లు, స్టాల్స్, తోపుడుబండ్లను చూస్తూ ప్రాంగణం మొత్తం కలియతిరిగి కలెక్టర్ పరిశీలించారు. కూరగాయల వ్యాపారులతో కలెక్టర్ ముచ్చటించారు. సమస్యలు ఏమైనా ఉన్నయా, ఇంకా ఏలాంటి వసతులు అవసరం ఉన్నాయి అని అడిగి తెలుసుకున్నారు. సరిపడా షెడ్లు లేవని, కొంతమంది వ్యాపారులు పట్టాలు కట్టి వ్యాపారం చేసుకుంటున్నామని చెప్పారు. లైటింగ్ విద్యుత్ స్విచ్ బోర్డు ఏర్పాటు చేయాలని, వర్షాలు పడితే ప్రాంగణం బురదతో నీళ్లు నిలిచిపోతాయని అన్నారు. వ్యాపారులకు రెండు టాయిలెట్ కావాలని సమస్యలను చెప్పారు. క్షుణ్ణంగా సమస్యలు తెలుసుకున్న కలెక్టర్ తక్షణమే స్పందించి, సమస్యలకు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. అధికారులను పంపించి ప్రతిపాదనలు సిద్ధం చేయించి, పనులు చేస్తామని కలెక్టర్ భరోసా కల్పించారు. ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కల్గించకుండా వారికి నమ్మకం పెంచేలాగా మర్యాదతో వ్యాపారం చేయాలని వ్యాపారులకు కలెక్టర్ తెలిపారు.









# మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ జన్మదిన వేడుకలు





**అశ్వారావుపేట రూరల్ మార్చి 12 నవభూమి:** మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య జన్మదిన సందర్భంగా బుధవారం అశ్వారావుపేట పట్టణంలోని అమ్మ సేవా సదన్ వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి వృద్ధులకు ఫ్రూట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు కురి శెట్టి నాగబాబు నాయుడు, నియోజకవర్గ కోఆర్డినేటర్ ఉపాధ్యాయుల సూర్యప్రకాశరావు, గౌరవ అధ్యక్షులు చిన్నం శెట్టి సత్యనారాయణ, కార్యదర్శి కట్టా శ్రీను, ఉపాధ్యక్షులు పసుపులేటి రామస్వామి నాయుడు, తాడేపల్లి రవి, మండల యూత్ అధ్యక్షులు చిక్కం గోపాలకృష్ణ, మద్దాల నాగేశ్వరరావు, ఉపేంద్ర, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తిరుమల శెట్టి అప్పారావు, మట్లకుంట కామేష్, మాసాబత్తుల శ్రీను, కొల్లు రమేష్ నాయుడు, రమణ సత్యనారాయణ, అయ్యప్ప, తదితరులు పాల్గొన్నారు.

# కాకర్లలో విద్యుత్ అధికారుల పొలం బాట కార్యక్రమం

### విద్యుత్ సబ్ స్టేషన్‌కు కేటాయించిన స్థలం పరిశీలన



**జూలూరుపాడు, మార్చి 12 (నవభూమి ప్రతినిధి):** –మండల పరిధిలోని కాకర్ల గ్రామంలో విద్యుత్ అధికారులు బుధవారం పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ మహేందర్ మండల విద్యుత్ శాఖ సహాయ ఇంజనీయర్ సతీష్ తో కలసి పాల్గొన్నారు. విద్యుత్ శాఖ కు సంబధించిన సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పొలాల వద్ద విద్యుత్తు మోటార్లకు కేపాసిటర్లను ఏర్పాటుచేసుకోవాలని, విద్యుత్ ప్రమాదాలు సంభవించకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం కాకర్ల విద్యుత్ సబ్ స్టేషన్ కు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ పరంగా ఏ సమస్య ఉన్నా నేరుగా అధికారులకు తెలియ జేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డిఈ రంగస్వామి, ఏడిఈ రవి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, వందనపు సత్యనారాయణ, అల్లాడి లింగారావు, చావా వెంకట రామారావు, పుల్లయ్య, చావా క్రిష్టయ్య, ఓర్సు కృష్ణ, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో ములకలపల్లి జిసిసి భవనం

- కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా కొత్త భవనం నిర్మాణం జరిగేనా
- గదులలో ఎలుకలు, వర్షాలకు తడిసిన బియ్యం





**ములకలపల్లి మార్చి 12 నవభూమి:** ములకలపల్లి మండల కేంద్రంలో గల జీసీసీ భవనం శిథిలావస్థకు చేరిన రేషన్ దారులకు ఇబ్బందిగా మారింది. మండలంలోని సుమారు పదిహేను వందలు రేషన్ కార్డులు కలిగి ఉన్న జిసిసి భవనం. గత 40 సంవత్సరాల క్రితం నిర్మించడం జరిగింది. నేడు పూర్తి గా శిథిలావస్థకు చేరి రేషన్ దారులకు ఇబ్బందికరంగా మారింది. శిథిల వ్యవస్థలో ఉన్న భవనం లో బియ్యం లో మట్టి కలిసి పోతుందని రేషన్ దారులు ఆవేదన పడుతున్నారు. తినే బియ్యం లో మట్టి రాళ్ళు వస్తున్నాయని రేషన్ కార్డు దారులు వాపోతున్నారు. మండల కేంద్రం లో ఉన్న ప్రజల తో పాటు వివిధ గ్రామీణ ప్రాంతాల నుంచి ఆదివాసి గిరిజన ప్రజలు రేషన్ బియ్యం తీసుకోవడానికి వస్తుంటారు ఉంటారు. భవనం అసౌకర్యంగా ఉందని, వర్షాం కురిసిందంటే రేషన్ షాపులో ఉన్న బియ్యం తడిసి ముద్దాయి పోయి విపరీతంగా ఎలుకలు చొరబడి బియ్యం బస్తాలను కొరికి చిల్లులు పెట్టడం వల్ల బియ్యం మట్టిలో కలిసి పోతున్నాయని, మట్టి కలిసిన బియ్యం ప్రజలకు పంపిణీ చేస్తున్నారని మండల కేంద్ర ప్రజలు పలువురు రోధిస్తున్నారు. మట్టితో కూడి,తడిసిన బియ్యం తిని ప్రజలు ఆనారోగ్య పరిస్థితులకు గురవుతున్నారని, కడుపు నొప్పి ఇతర ఆనారోగ్యాలు ఏర్పాడే ప్రమాదం ఉందని ప్రజలు వాపోతున్నారు. వేసవి కాలంలో ప్రజలు బియ్యం తిసుకునేందుకు వస్తే ఎర్రని ఎండలో క్యూ లైన్ లో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, ఎక్కువ గా జీసీసి లో మహిళలే రేషన్ తీసుకోవడానికి రావడం జరుగుతుంది. ఎండ తీవ్రతకు నిలబడలేక మహిళలు ఆసుపత్రి పాలైన అనేక సందర్భాలు ఉన్నాయి. రేషన్ కార్డుదారులకు మంచినీటి సౌకర్యం ఇతర సౌకర్యాలు లేక రేషన్ దారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి వెంటనే అసౌకర్యంగా శిథిలావస్థకు చేరిన జిసిసి పాత భవనాన్ని తొలగించి నూతన భవనాన్ని నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రణాళిక ప్రకారం క్రమపద్ధతిలో ఖమ్మం అభివృద్ధికి చర్యలు









**(1 వ పేజీ తరువాయి)** మనం ఆరోగ్యంగా ఉండాలంటే మురికి కాలువలు ఉండకూడదని, పట్టణం శుభ్రంగా ఉండాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని, ప్రతి అంశాన్ని కలెక్టర్, మున్సిపల్ కమీషనర్, ప్రభుత్వ యంత్రాంగం మాత్రమే చేయాలని ఆశించకుండా ప్రజలు కూడా బాధ్యతాయుతంగా ఉండాలని మంత్రి తెలిపారు. ప్రజలు తడి, పొడి చెత్త వేరువేరుగా చేసి మున్సిపల్ కార్మికులకు అందించాలని అన్నారు. ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో ప్రజల మధ్య కష్ట పడితేనే ఫలితం లభిస్తుందని అన్నారు. మనకు ఉన్న పదవులు శాశ్వతం కాదని, మనం చేసిన పని మాత్రమే శాశ్వతంగా మిగిలిపోతుందని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రపంచంలో వచ్చే మార్పులపై మనం దృష్టి పెట్టాలని, రెండు సంవత్సరాల క్రితం దేశంలో పట్టణీకరణ కారణంగా అర్బన్ జనాభా పెరిగిందని అన్నారు. ఖమ్మం నగర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న మంత్రి తుమ్మలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలపాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న వసతులను ఉపయోగిస్తూ ఖమ్మం నగరంలో త్రాగునీరు వస్తుందా, పారిశుధ్య పనులు రెగ్యులర్ గా జరుగుతున్నాయా, ప్రజల కష్టాలను తీర్చేందుకు అధికారులు ఫీల్డ్ లెవల్లో ఉన్నారా లేదా అని మంత్రి నిరంతరం సమీక్షిస్తూనే ఉంటారని కలెక్టర్ తెలిపారు. దూర దృష్టితో పనిచేస్తేనే ప్రభుత్వ యంత్రాంగానికి, ప్రజా ప్రతినిధులకు పేరు వస్తుందని అన్నారు. వరదల సమయంలో ప్రజలను కాపాడేందుకు పగలు, రాత్రి కష్టం చేశామని, రెండు రోజులలో నష్ట పరిహారం కూడా అందించామని అన్నారు. రాబోయే రోజులలో వరదలు వచ్చినప్పుడు నష్టాన్ని, వరద ప్రభావాన్ని తగ్గించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఢిల్లీ, ముంబై వంటి పెద్ద పట్టణాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఉందని, ఖమ్మం లాంటి చిన్న నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వచ్చిందంటే మంత్రి కృషి ఎంతో ఉందని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వల్ల ప్రజల ఆరోగ్య పరిస్థితులు మెరుగవుతాయని, ఆసుపత్రి బిల్లులు తగ్గుతాయని అన్నారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా వేగవంతంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి చేస్తామని, కొంతకాలం మనకు కష్టం ఉన్నా భవిష్యత్తు తరాలు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ తో బాగు పడతాయని తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా ఉన్న విధంగా భవిష్యత్తులో ఖమ్మం నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టం ద్వారా దేశంలోనే పెద్ద నగరాలతో మన ఖమ్మం పోటీ పడుతుందని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ డ్రైనేజీ, త్రాగునీరు, విద్య, పర్యాటకంగా అన్ని రకాలుగా ఖమ్మం నగరం అభివృద్ధి చెందాలని మంత్రి తుమ్మల పనులు చేస్తున్నారని అన్నారు. గతంలో వరదల వల్ల వచ్చిన దుస్థితులు మరోసారి రాకుండా కాలువ పునరుద్ధరణ పనులు చేపట్టామని అన్నారు. రఘునాధపాలెం మండలంలో రైతులకు సాగునీరు అందించేందుకు మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేసి ఉగాది నాటికి పనులు పూర్తి చేసేలా మంత్రి తుమ్మల పర్యవేక్షిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూ గత సంవత్సర కాలంలోనే ఖమ్మం నగర అభివృద్ధికి కోట్ల రూపాయలను మంత్రి తుమ్మల మంజూరు చేయించారని, రాష్ట్ర ప్రభుత్వం నుంచే కాకుండా కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా నిధులు సాధించడం జరిగిందని అన్నారు. కృష్ణా, గోదావరి నదులను సీతారామ ప్రాజెక్టు ద్వారా లింక్ చేసి ప్రజలకు త్రాగునీరు, రైతులకు సాగునీరు అందించిన భగీరథుడు తుమ్మల నాగేశ్వరరావు అని అన్నారు. పూణే నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంతో పారిశుధ్యం మెరుగు పడిందని అన్నారు. ప్రజల సహకారంతో పూణే కంటే మెరుగ్గా ఖమ్మం నగరాన్ని అందంగా తయారు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ ఖమ్మంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్ట్ శంకుస్థాపన చేయడం జరిగిందని, ఇందులో తొమ్మిదిన్నర కిలో మీటర్ల మేర అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, పైప్ లైన్, సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లను 250 కోట్లతో నిర్మిస్తున్నామని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంలో భాగంగా ఆక్రమణలను తొలగింపుకు సర్వే చేస్తున్నామని, ఆక్రమణల తొలగింపులో ప్రజలంతా సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ రవికుమార్, కార్పొరేటర్లు చావా నారాయణ రావు, కమర్తపు మురళీ, ఆళ్ల నిరోష, ఇతర కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.



## ప్రభుత్వ అభివృద్ధిని చూసి భయపడుతున్న బీఆర్ఎస్: బండారు



**ఎర్రుపాలెం, నవభూమి, మార్చి 12:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి భ రా సా పార్టీ భయపడుతుందని మధిర మార్కెట్ కమిటీ అధ్యక్షులు బండారు నరసింహా రావు అన్నారు. 2014 సంవత్సరంలో మిగులు బడ్జెట్ తో తెలంగాణ రాష్ట్రాన్ని మీకు అప్పగిస్తే కేవలం కొంతమందికి మాత్రం లబ్ధి చేకూరే విధంగా పథకాలు పెట్టుకొని మిగిలిన వాళ్ళను గాలికి వదిలేసి అప్పుల రాష్ట్రంగా మార్చి అదే అభివృద్ధి అదే సంక్షేమం అని భ్రమలలో తిరిగిన మీకు కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధి ఎలా తెలుస్తుందని విమర్శించారు. మధిర నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు కళ్ళుతెరిచి చూస్తే కనపడతాయి అన్నారు. మీరిచ్చిన సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే వాటితో పాటు ఉచిత విద్యుత్,మహిళ లకు ఉచిత బస్సు, పది లక్షల ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇల్లు,500 కే గ్యాస్,రైతు రుణమాఫీ రెండు లక్షల వరకు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,సన్న వడ్లకు బోనస్ ఇలా ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ ముందుకు వెళ్తున్న ప్రజాప్రభుత్వాన్ని చూడలేక అడ్డగోలు మాటలు మాట్లాడు తూ బురదచల్లే కార్యక్రమాలు మానుకోవాలన్నారు. లేకుంటే ప్రజలు మిమ్మల్ని గ్రామాల్లో తిరగనివ్వరని అన్నారు.

## బేతాళపాడులో అగ్ని ప్రమాదం ఇల్లు దగ్ధం

### నిరాశ్రయులకు ఎమ్మెల్యే రాందాస్ పరామర్శ





**జూలూరుపాడు, మార్చి 12 (నవభూమి ప్రతినిధి):**–మండల పరిధిలోని బేతాళపాడు గ్రామపంచాయతీ శివారు పంతులు తండా లో బుధవారం అగ్ని ప్రమాద సంఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన గుగులోత్ రాందాస్ ఇల్లు ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి అయింది. అగ్ని ప్రమాదంలో సర్వం బుగ్గిపాలై కట్టు బట్టల తో మిగిలారు. కుటుంబ సభ్యులు వ్యవసాయ పనులకు వెళ్ళారు. ఇంటి వద్ద ఎవరూ లేని సమయంలో ప్రమాదం సంభవించిందని బాధితులు వాపోతున్నారు. గమనించిన స్థానికులు మంటలు ఆర్పడానికి ప్రయత్నం చేసినప్పటికీ ఫలించలేదు. ఇంట్లో ఉన్న 20 బస్తాల ధాన్యం,3తులాల బంగారం,80వేల రూపాయల నగదు, నిత్యవసర వస్తువులు, ఎలక్ట్రానిక్ వస్తువులు పిల్లల చదువుకు సంబంధించిన సర్టిఫికెట్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. సమాచారం తెలుసుకున్న వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాసు నాయక్ బాధిత కుటుంబ సభ్యులను చరవాణి లో పరామర్శించారు. ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని భరోసానిచ్చారు. ఎమ్మెల్యే సూచన తో మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగిలాల్ నాయక్ ప్రమాద బాధితులను పరామర్శించి భరోసా ఇచ్చారు.

## గ్రూప్ 2 ఫలితాల్లో స్టేట్ 17 ర్యాంకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా 1వ ర్యాంక్ సాధించిన కల్వరాల వాసి అజయ్ కుమార్ రెడ్డి

**వీపనగండ్ల మార్చి 13 నవభూమి:**–తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన గ్రూప్ 2 ఫలితాలో వీపనగండ్ల మండలం కల్వరాల గ్రామానికి చెందిన జన్నుంపల్లి అజయ్ కుమార్ రెడ్డి, తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్ 2 ఫలితాలలో స్టేట్ 17వ ర్యాంకు సాధించి అలాగే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా 1వ ర్యాంక్ సాధించారు. అజయ్ కుమార్ రెడ్డి తండ్రి సత్య శీలా రెడ్డి, ఎంతో ఉన్నతమైన చదువులు చదివించి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రుల కన్న కలలను జన్మనిచ్చిన కల్వరాల గ్రామానికి గౌరవపలమని అన్నారు. తన ప్రయత్నాన్ని ఎంతో శ్రమతో గ్రూప్ 2 రాష్ట్రంలోనే 17వ ర్యాంకు, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా 1వ ర్యాంక్ సాధించారు.

## విద్యార్థులు ఒత్తిడిని తట్టుకుంటూ పరీక్షల భయాన్ని జయించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుంది
- పదవ తరగతి ఫలితాలు భవిష్యత్ లక్ష్యాలకు మార్గదర్శకాలు
- పదవ తరగతి పరీక్షలకు సులువైన పద్దతులపై విద్యార్థులకు అవగాహన కలిపించిన్ల కలెక్టర్






**ఖమ్మం నవభూమి బ్యూరో, మార్చి12 :** పదో తరగతి పరీక్ష ఫలితాలు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తొలిమెట్టు అని, ఉన్నత విద్య లక్ష్య సాధనకు దిక్సూచిగా నిలుస్తాయాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. స్థానిక పాండురంగాపురం లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల కు అందిస్తున్న భోజనం, వసతి సదుపాయాలు, విద్యా బోధన, రోజువారీ దినచర్య, స్కూల్ పరిసరాలను పరిశీలించారు. కొనసాగుతున్న పదవ తరగతి గదులను సందర్శించారు. కలెక్టర్ టీచర్ గా పలు అంశాలపై విద్యార్థులకు విద్యాబోధన చేశారు. జువాలజీ పాఠ్యాంశాల పై విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని అంచనా వేశారు. అనంతరం కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులతో ముఖాముఖిగా ముచ్చటించారు. విద్యార్థులతో మమేకమై ఎలా చదువుతున్నారు? టీచర్లు పాఠాలు ఎలా చెపుతున్నారు? పాఠ్యాంశాల బోధన పట్ల అవగాహన కలుగుతుందా? మీరు ఎంచుకున్న లక్ష్యాలు ఏమిటి? అని తదితర విషయాలపై కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థులకు అందించే నాణ్యమైన విద్యా విధానం, విద్యార్థుల కోసం తయారు చేసినటువంటి ప్రణాళిక, పరీక్షల సమయంలో ధైర్యంగా, ఒత్తిడి లేకుండా ఉండే పలు విషయాలపై కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థికి జీవితంలో ఒక గొప్ప లక్ష్యం ఉండాలని, దాని సాధన దిశగా కృషి చేయాలని, మన లక్ష్యాన్ని ఎలా చేరుకోవాలో ప్రణాళిక తయారు చేసుకొని క్రమ పద్ధతిన ఆ దిశగా పయనించాలని సూచించారు. పదవ తరగతి ఫలితాలు విద్యార్థుల భవిష్యత్తు యొక్క లక్ష్యాలు సాధించడానికి మార్గదర్శకంగా ఉంటాయన్నారు. పదవ తరగతి ఫలితాల్లో ఎన్ని మార్కులు వస్తాయి అని విద్యార్థులు ఆలోచించకుండా వారి భవిష్యత్తు లక్ష్యాలను చేరుకోవడానికి కష్టపడి చదవాలని అన్నారు. పదవ తరగతి తర్వాత అనేక ఉన్నత కోర్సులు చేయాలని సూచించారు. నిరంతరం కష్టపడుతూ ఉంటే భవిష్యత్తు మార్గాలు చేరుకోవచ్చని అన్నారు. విద్యార్థులు ఒక మంచి జీవితం కోసం ప్రేరణ కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాటు అన్ని రకాల పుస్తకాలు, సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. పరీక్షలకు 10 రోజులే సమయం ఉన్నందున కాలాన్ని వృధా చేయవద్దన్నారు. విద్యార్థులు సమన్వయంతో చదువుకోవాలని, వెనుకబడిన విద్యార్థులుకు సహకారం అందించాలన్నారు. జిల్లాలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ అన్నారు. ఆనతరం కలెక్టర్, స్కూల్ టీచర్ల లకు విద్యా బోధన, పరీక్షల పట్ల పలు సూచనలు చేశారు. విద్యార్థుల పట్ల ప్రభుత్వ పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులకు మరింత బాధ్యత ఉంటుందని, బడుగు, బలహీన వర్గాల పిల్లలు అధికంగా మన పాఠశాలలో చదువుతారని, వీరిపై ప్రత్యేక శ్రద్ధ వహించి, జీవితంలో పెద్ద స్థాయికి చేరేలా చూడాలని, పిల్లలు మంచి ఆశయాలు పెట్టుకునేలా మన ఉపాధ్యాయులే నిరంతరం ప్రోత్సహిస్తూ ఉండాలని తెలిపారు. విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేశాం అనేది కీలకమని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో డిఈవో సోమశేఖరశర్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





## నాయకపోడ్ రాయి పాపన్న జాతర







**గుండాల మార్చి 12 నవభూమి:** ఆదివాసీ సమాజంలో ఇలవేల్పు జాతరలు అత్యంత ప్రధానమైనవి. ప్రతి ఏడాది మాఘ పున్నమి తరువాత జాతరలను ఎవరి గొట్టు ఇంటి పేరు వారు వారి యొక్క వేల్పుల పండుగలను సాంప్రదాయబద్ధంగా జరుపుకుంటారు. ఆదివాసీ సమాజంలో జాతరల వ్యవస్థ అతి ప్రాచీనమైనది. గుండాల మండల కేంద్రంలో నాయకపోడు కులదైవం శ్రీ రాయి పాపయ్య అనమాల కన్నయ్య పండగ జాతర బుధవారం మండల కేంద్రంలో ప్రారంభమైంది. బుధవారం సాయంత్రం గుట్ట నుండి బయలుదేరి గర్భ గుడిలో మండమెలిగి అనంతరం గంగ స్నానానికి వెళ్లి వచ్చే సమయంలో గుండాల పురవీధుల్లో నుండి గర్భగుడి కి చేరుకున్నారు. గురు, శుక్రవారాల వరకు ఈ పండగ ఆదివాసి నాయక పోడు ఆడబిడ్డ లక్ష్మీదేవరా ఆట సాంప్రదాయాల నడుమ డోలి చప్పుళ్ళతో ఆదివాసి నృత్యాలతో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గుండాల మండలం ఆదివాసి నాయకపోడు కుల సంఘం అధ్యక్షులు చేబోతు రంజిత్ కుమార్, చేబోతు రవి, రాజు, రమేష్, దబ్బ దేవేందర్, గిరి బాబు, సింగం కుమార్, దేవి రెడ్డి వీర కుమార్, సీత రాములు, దబ్బశోభన్ బాబు, చేబోతు రాజబాబు, పాండ్ల నగేష్, సాయి, మేకల సమ్మయ్య, రమేష్, గోవింద నరసింహారావు, బుజ్జి బాబు, గుండాల మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.